తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి


మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

శుక్రవారం
26 జూన్ 2026

పేజీలు : 08



Follow :




- మార్కెట్లో రూ.2 వేలు అయ్యే వస్తువులకు స్కూల్లో రూ.20 వేలు
- శ్రీ చైతన్య, నారాయణ మాస్టర్ మైండ్ సెయింట్ మార్క్స్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

"విద్యార్థులకు విద్య నేర్పాల్సిన పాఠశాలలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి."

– ప్రజా, విద్యార్థి సంఘాల నేతలు

### "విద్య వ్యాపారమా?"

ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులకు కూడా భారీ పుస్తకాల కిట్లు విక్రయిస్తూ, యూనిఫాం నుంచి బ్యాగ్ వరకు స్కూల్ యాజమాన్యాలే కొనాలని ఒత్తిడి తెస్తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఫీజులతో పాటు స్టేషనరీ, యూనిఫాంల పేరిట వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారంటూ ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

# ప్రైవేట్ స్కూల్లా.. లేక స్టేషనరీ షాప్‌లా?

## స్టేషనరీ, యూనిఫాం అన్నీ స్కూల్లోనే కొనాలని హుకుం

*బంట్వారం/తాండూరు/యాలాల, జూన్ 25 (జనంసాక్షి) :*

స్టూడెంట్లకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన స్కూళ్లు ప్రస్తుతం స్టేషనరీ, టైలరింగ్ షాపులుగా మారిపోయాయి. పలు ప్రైవేటు, కార్పొ రేట్ స్కూళ్లు కమర్షి యల్ కాంప్లెక్స్ లను తలపిస్తు న్నాయి. స్టూడెంట్లకు కావాల్సిన యూనిఫామ్ తో సహా పుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, బూట్లు, టై, బెల్ట్ తో పాటు చివరకు బ్యాగ్ సైతం తమ వద్దగానీ, తాము చెప్పిన చోట గానీ కొనాలని ఆదేశాలు జారీ చేస్తున్నాయి. తప్పని పరిస్థితుల్లో కొనేందుకు వెళ్తున్న తల్లిదండ్రులకు అక్కడి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. బయట మార్కెట్ లో దొరికేధర కంటే మూడు, నాలుగు రెట్లు ఎక్కువ వసూలు చేస్తూ పేరెంట్స్ ను నిలువు దోపిడీ చేస్తు న్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో బహిరంగం గానే ఈ దందా నడుస్తున్నా ఆఫీసర్లు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. విద్యాసంవత్సరం ప్రారంభంలో.. స్కూళ్లను తనిఖీలు చేస్తామని ప్రకటనలు ఇవ్వడమే తప్ప.. ఏ ఒక్క స్కూల్ పైనా కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. అయితే, ఆఫీసర్ల అండదండలతోనే మేనేజ్ మెంట్లు ఈ దందా సాగిస్తున్నాయని పేరెంట్స్ ఆరోపిస్తున్నాయి. ఈ దందాను ఆపేలా సర్కారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎల్కేజీ, యూకేజీ పిల్లలకు కూడా కిలోల కొద్దీ పుస్తకాలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. బయట మార్కెట్ రూ.1500 నుంచి రూ.2 వేల లోపు వచ్చే పుస్తకాలు, బుక్స్ కిట్కు స్కూళ్లలో రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు చార్జ్ చేస్తున్నారు.




**యాలాలలో కెవిపిఎస్ ఆగ్రహం :**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్), వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాలాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని,పుస్తకాలను అధిక రేట్లకు అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని, లేదంటే త్వరలోనే ప్రైవేటు స్కూళ్ల ఫీజుల దోపిడికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా కేవీపీస్ ప్రజా సంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

### తాండూరులో అధిక ఫీజుల దందా :

ప్రజా సంఘాలు , విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తాండూరు ఎంఈఓ ఆఫీసులో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని, పుస్తకాలను అధిక రేట్లకు అమ్ముతున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని మెమరండం ఇచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, టిఎస్ ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వహాబ్, ఎస్సీ ఎస్టీ బిసి, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ చైతన్య, నారాయణ, ది మాస్టర్ మైండ్, సెంట్ మార్క్స్, ఇతర ప్రైవేటు స్కూలులో అధిక ఫీజుల దోపిడీకి పాల్పడుతూ, యూనిఫామ్స్, బ్యాగులు, పుస్తకాలు ఎంఆర్పి కంటే అత్యధిక రేట్లకు అమ్ముతూ తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఏకంగా ఒక్కొక్క క్లాసుకు 8000 వేల రూపాయల నుండి 15వేల



రూపాయల వరకు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని కనీసం వీటికి బిల్లు కూడా ఇవ్వకుండా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు.

# బోడుప్పల్, చెంగిచర్లకు తాగునీరేదీ..?


మిగతా మెయిన్‌లో

- చెంగిచర్ల జలమండలి ఆఫీస్ ఎదుట బీఆరఎస్ మహాధర్నా
- అధికారులకు వ్యతిరేకంగా స్థానికులు పెద్దఎత్తున నినాదాలు




## మైక్రో ఫైనాన్స్ మోత... పేదలపై వసూళ్ల కొరడా

- వారం వాయిదాలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు
- ఇళ్ల వద్దకు వచ్చి ఒత్తిడి, మహిళలపై వేధింపులు
- రుణాల ఉచ్చులో చిక్కుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు
- ప్రభుత్వం నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్




లోపలి పేజిలో

### తెలంగాణలో సర్ ప్రక్రియకు సహకరించాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

లోపలి పేజిలో

### శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రారంభమైన సర్ - 2026

హెల్ప్‌లైన్ డెస్క్‌ను ప్రారంభించిన శేరిలింగంపల్లి జెడ్సి

# అంబర్‌పేట్‌లో గంజాయి విక్రేత అరెస్ట్



**అంబర్పేట్, జూన్ 25 (జనంసాక్షి)** : అంబర్‌పేట్ నుంచి రామంతపూర్ వెళ్లే రోడ్డులో పై ఎలక్ట్రాన్స్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఖడ్గ (31 ) నేపాల్ దేశానికి చెందిన వ్యక్తి రామంతపూర్ లో నివాసం. ఈ నిందితుడి వద్ద నుండి మూడు సాచెట్ల ప్యాక్ చేసిన 26.20 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం రామంతపూర్ లోని అతని నివాసంలో శోధాలు నిర్వహించి 13 సాచెట్ల 118.56 గ్రా . గంజాయి మరియు 720 గ్రామస్ లూస్ గంజాయి స్వాధీనపర్చుకున్నారు . పూణే కు చెందిన ఒక వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి స్థానిక వినియోగదారులకు అధిక లాభాలకు విక్రయిస్తున్నాడని వెల్లడించింది. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరు పరిచారు. పరారీలో ఉన్న గంజాయి సరఫరా దారున్ని మరియు వినియోగదారులను గుర్తించే చర్యలు కొనసాగుతున్నాయి.

# నూతన వధూవరులు ఆశీర్వదించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జూన్ 25(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కాలె బాలమైసయ్య యాదమ్మ దంపతుల కుమార్తె శివలీల,పాలాది అనిల్ కుమార్ ల వివాహం కల్వకుర్తి మానస గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహ శుభకార్యానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులు శివలీల అనిల్ కుమార్,లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.కుటుంబ సభ్యులందరినీ కలిసి శుభాకాంక్షలు అందించారు.ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే వెంట రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎమిరెడ్డి భగవాన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రామస్వామి,వార్డు సభ్యులు మహేష్,నాయకులు సురేందర్ రెడ్డి,రవి కిరణ్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో 'సర్' షురూ..

## పాల్గొన్న పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



**బోడుప్పల్ (జనంసాక్షి) :** మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో ప్రత్యేక సంక్షిప్త సవరణ సర్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని ఓటర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సవరణలు చేయించుకోవాలని కోరారు.అలాగే యువత 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవడం అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజు, బిట్టు, స్థానిక నాయకులు, ఎన్నికల సిబ్బంది, మరియు పలువురు ఓటర్లు పాల్గొన్నారు.

# చట్టాలను గౌరవించి సత్ప్రవర్తనతో జీవించాలి

## పట్టణ సీఐ సీతారాం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు షాద్‌నగర్ పట్టణ సీఐ సీతారాం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రౌడీ షీటర్లు, రౌడీ షీట్లు క్లోజ్ అయిన వ్యక్తులు చట్టాలను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. గతంలో జరిగిన సంఘటనలను మరచి, భవిష్యత్తులో ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా సమాజంలో గౌరవప్రదమైన పౌరులుగా మెలగాలని కోరారు. అలాగే, రౌడీ షీట్లు క్లోజ్ అయినప్పటికీ వారి ప్రవర్తనపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, ఎవరైనా తిరిగి నేర కార్యకలాపాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి, కుటుంబ బాధ్యతలు సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రశాంత జీవనం గడపాలని సూచించారు ప్రజల్లో భయాందోళనలు కలిగించే చర్యలకు దూరంగా ఉండి, సమాజంలో సఖ్యత,శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. పోలీసు శాఖ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ఇంటింటి సర్వేలో బిఆర్ఎస్ నేత గుర్ల తిరుమలేష్

**శేరిలింగంపల్లి, జూన్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో సైతం గురువారం అధికారికంగా మొదలైంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గుల్మోహర్ పార్క్, నేతాజీ నగర్, డాక్టర్స్ కాలనీ ప్రాంతాల బూత్ లెవల్ అధికారులతో శేరిలింగంపల్లి సీనియర్ బిఆర్ఎస్ నేత గుర్ల తిరుమలేష్ గుల్మోహర్ పార్క్ లైబ్రరీలో కాలనీవాసులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియ యొక్క వివిధ అంశాలపై వివరంగా తెలియజేశారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సరిచూడడం, అర్హులైనవారిని చేర్చడం, మృతులు, వలస వెళ్లినవారు, డూప్లికేట్ పేర్లు తొలగించడం వంటి కార్యక్రమాలను క్షుణ్ణంగా సమీక్షించారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ఈ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజల సహకారం కీలకమని ఈ సందర్భంగా నాయకులు తిరుమలేష్ అన్నారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ అధికారులు తమ సమస్యలు, సవాళ్లను వివరించగా వాటిని పరిష్కరించడానికి అన్ని విధాల సహకరిస్తామని తిరుమలేష్ వారికి హామీని ఇచ్చారు. ప్రజలు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందా లేదా అని తనిఖీ చేసుకోవాలని, ఏవైనా మార్పులు, సవరణలు ఉంటే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని కోరారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుందని, ఆ తర్వాత డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసి క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్ స్వీకరించి అక్టోబర్ 1న ఫైనల్ జాబితా వెలువరించనున్నారని తిరుమలేష్ గౌడ్ స్థానికులకు తెలిపారు.



# తాడిపర్తి అభివృద్ధికి రూ.6.65 కోట్లు

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి గ్రామస్తుల కృతజ్ఞతలు

**యాచారం,జూన్ 25(జనం సాక్షి) :** యాచారం మండలం తాడిపర్తి గ్రామ సమగ్ర అభివృద్ధికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో టీజీఐఐసి నుండి రూ.6 కోట్ల 65 లక్షల భారీ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు మరియు కమ్యూనిటీ భవనాలను నిర్మించనున్నారు. గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీలం రాము ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని నిరంతరం అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం ఝాన్సీ, మాజీ సర్పంచ్ దూస రమేష్, వార్డ్ మెంబర్లు దార దశరథ, యూసుఫ్ పటాన్, యాచారం మమత, మంజుల, యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతకాని మంజుల, నాయకులు యాదగిరి, కట్టెల చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ వాణి

**ఘట్కేసర్, జూన్ 25 (జనంసాక్షి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ కమిషనర్ వాణి గురువారం ఘట్కేసర్ సర్కిల్-06 పరిధిలోని ఘట్కేసర్ వార్డులో క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశం, వేణుగోపాల్, పర్యవేక్షక అధికారులు, బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో కలిసి పలు ప్రాంతాలను సందర్శించి ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాల నవీకరణ పనులను సమీక్షించిన డిప్యూటీ కమిషనర్, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అధికారిక సామగ్రి పంపిణీని పర్యవేక్షించారు. అలాగే ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు చేపడుతున్న ఇంటింటి ధృవీకరణ కార్యక్రమాలను పరిశీలించి స్థానిక నివాసితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు, తప్పులేని ఓటరు జాబితా తయారీకి అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని ఆమె సూచించారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశం, వేణుగోపాల్, బీఎల్‌వో సూపర్వైజర్లు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నిర్మూలనకు సైఫాబాద్ పోలీసుల అవగాహన ర్యాలీ

### చింతల్‌బస్తీలో 150 మంది విద్యార్థులతో భారీ కార్యక్రమం

**ఖైరతాబాద్, జూన్ 25 (జనంసాక్షి) :** మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సైఫాబాద్ పోలీసులు గురువారం చింతల్‌బస్తీ ప్రాంతంలో భారీ అవగాహన ర్యా లీ నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో) ఎ. సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్మల హైస్కూల్ ప్రిన్సిపా ల్ లక్ష్మి, ఉపాధ్యాయులు మరియు సుమారు 150 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొని మాదకద్ర వ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజంపై కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. చింతల్‌బస్తీ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో ఎ. సీతయ్య మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువ త భవిష్యత్తును నాశనం చేసే సామాజిక శాపం. డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ప్రతి యువకుడి బాధ్యత. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలి” అని అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఎవరికి తెలిసినా వెంటనే పోలీసులకు అందించాలి. ప్రజల సహకారంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుంది అని ఆయన పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు డ్రగ్స్ కు నో చెప్పండి. జీవితానికి యెస్ చెప్పండి డ్రగ్స్ లేని యువత బలమైన దేశం ఆరోగ్యాన్ని ఎంచు కోండి డ్రగ్స్‌ను కాదు డ్రగ్స్‌ను అరికట్టండి భవిష్య త్తును రక్షించండి వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పోలీసు అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బోడుప్పల్, చెంగిచర్లకు తాగునీరేదీ..?

**చెంగిచర్ల జలమండలి ఆఫీస్ ఎదుట బీఆర్ఎస్ మహాధర్నా ● అధికారులకు వ్యతిరేకంగా స్థానికులు పెద్దఎత్తున నినాదాలు**

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కాలనీలప్రజలు చెంగిచర్ల క్రాంతికాలనీలోని జలమండలి కార్యాలయం ముందు బైఠాయించి మహాధర్నా నిర్వహించారు. బోడుప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్. సిగురు రేణుక రవికుమార్ నేతృత్వంలో వందలాది మంది కాలనీల ప్రజలు జలమండలి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ భారీ ర్యాలీగా జలమండలి కార్యాలయానికి తరలి వచ్చి పెద్దఎత్తున ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తరవిగౌడ్, సిగురు రేణుకరవికుమార్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఏనాడూ తాగునీటి కోసం ఇలా ఇబ్బందులు పడలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలు తాగునీటికోసం నానా ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్లనే బోడుప్పల్, చెంగిచర్ల డివిజన్‌లలో ప్రజలు కొన్ని నెలలుగా తాగునీటి కోసం తంటాలుపడాల్సి వస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జలమండలి అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని, ఆ తర్వాత ప్రజల కష్టాలను పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని కొత్త రవిగౌడ్, సిగురు రేణుక రవికుమార్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గపు కృష్ణ గౌడ్, టెలిఫోన్ కాలనీ అధ్యక్షులు ఏ.ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి రమేశ్, ఏవిఆర్ కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా. ఎస్వై నగర్ కాలనీ అధ్యక్షులు కాంతారెడ్డి, కోశాధికారి కల్లెం సిద్దులు, బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు సోమన్న, ఉపాధ్యక్షులు కందగట్ల మహేశ్, సూరజ్‌నగర్, మహాలక్ష్మినగర్, అయోధ్యనగర్ కాలనీల ప్రతినిధులు విఎస్ఎస్ చారి, శ్రీనివాసడ్డి, పాపాజీరావులతో పాటు వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళలు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## సర్ సర్వేలో నాణ్యతకు ప్రాధాన్యం : జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్

**కూకట్‌పల్లి, జూన్ 25 (జనంసాక్షి) :** కూకట్‌పల్లి సర్కిల్-52 పరిధిలోని కూకట్‌పల్లి, బాలాజీనగర్ వార్డుల్లో కొనసాగుతున్న సర్-2026 సర్వే పనులను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ఐఏఎస్ ఆకస్మికంగా పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి అర్హుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు. సర్వే ప్రక్రియలో డేటా నాణ్యత, క్షేత్రస్థాయి ధృవీకరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ గడువులోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పురోగతిని సమీక్షించిన ఆయన, ప్రతి అర్హ కుటుంబాన్ని గుర్తించి వివరాలు నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ కమిషనర్ జి. ఆంజనేయులు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ డి. ఉదయ్ కుమార్, బీఎల్ఓ సూపర్వైజర్ పి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.







## శ్రీ వీరాంజనేయ స్వామి మహా విగ్రహ నిర్మాణ శంకుస్థాపన



**బోడుప్పల్-జనంసాక్షి :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి మహా విగ్రహ నిర్మాణ శంకుస్థాపన (భూమిపూజ) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహా విగ్రహ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన, పునఃప్రతిష్ఠ భూమిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, విగ్రహ దాత దర్గా సుధాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర (మార్కండేయ) స్వామి ఆలయ భూముల కౌలు హక్కు వేలం పాట



**మర్పల్లి జూన్ 25 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో గల శ్రీ సంగమేశ్వర (మార్కండేయ) స్వామి ఆలయ భూములు సర్వే నెం.280 విస్తీర్ణం 2-14, సర్వే నెం 335 విస్తీర్ణం 9-18, సర్వే నెం 336 విస్తీర్ణం 5-37 మొత్తం (ఎ. 17-29 గుంటల భూమి) 2026-27 ఒక సంవత్సరం కాల పరిమితి కి అనగా తేది 1-7-2026 నుండి 30.6.2027 వరకు ఒక సంవత్సరం మాత్రమే వ్యవసాయం చేసుకోవడానికి మాత్రమే తేది 01.07.2026 బుదవారం రోజు ఉదయం 1.30 గంటలకు ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలో కౌలు హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రైతులకు, వ్యవసాయ దారులకు ఇవ్వబడును. ఈ వేలం పాటలో పాల్గొను వారు ముందుగా రూ.5000/- లు డిపాజిట్ చేయాలి. కౌలు హక్కు వేలంపాట లో భూమి తీసుకోక పోతే డిపాజిట్ రూపాయలు తిరిగి వాపసు ఇవ్వ బడును. కావున ఆసక్తి కల రైతులు, వ్యవసాయ దారులు కౌలు హక్కు బహిరంగ వేలంపాట నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్య నిర్వహణాధికారి శ్రీశాంత్ కుమార్ తెలిపారు.



# ప్రతినెల పెన్షన్ లబ్ధిదారులకు గొప్ప సేవా కార్యక్రమం

**కొడంగల్, జూన్ 25 (జనంసాక్షి) :** కొడంగల్ పోస్టాఫీస్ సమీపంలో పెన్షన్ కోసం వచ్చిన వికలాంగులు, వయోవృద్ధులు, వితంతువులకు టిఫిన్ మరియు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. కొడంగల్ మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ ఆర్. వాణి మధుసూదన్ యాదవ్ దంపతులు ప్రతినెల పెన్షన్ కోసం వచ్చే లబ్ధిదారుల కోసం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సేవ చేయడం గొప్ప మానవతా కార్యక్రమమని అన్నారు. కౌన్సిలర్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్ షీలా దేవి, రాహుల్ యాదవ్, అవుసుల పరమేష్, శేఖర్, మోహన్, బండి గోపాల్, బలరాం, తాండ్ర శ్రీను, జట్కల రాములు, శివారెడ్డి జస్వంత్, విఘ్నేష్, పాశం సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్, జూన్25 (జనంసాక్షి):** త్యాగానికి ప్రతీక మొహర్రం హిందూ ముస్లిం సోదరులు కలిసి జరుపుకునే ఈ పండుగ సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తుందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మొహర్రం సందర్భంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో జామే మసీద్ దగ్గర పీర్ల మసీదులో పీర్లకు చాదర్ సమర్పించారు.కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, బొంరాస్ పేట్ మండల్ మాజీ వైస్ ఎంపీపీ చేరి నారాయణ రెడ్డి, మంగళ శేఖర్ ,కొడంగల్ మాజీ వార్డ్ మెంబర్. హౌసుల పరమేష్ ,వి రవీంద్ర చారి. రవీందర్ గౌడ్. గౌరీ శంకర్ ,జైన్ భాయ్ ,మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# నేక్నాంపూర్ వార్డులో పౌర సమస్యలపై కమిషనర్ సమీక్ష



**రాజేంద్రనగర్,జున్25(జనంసాక్షి) :** "వన్ వార్డ్ ఎవరీ డే" కార్యక్రమంలో భాగంగా శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన నేక్నాంపూర్ వార్డును సందర్శించి స్థానికులు, ఆర్‌డబ్ల్యూఏ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ ప్రతినిధుల బృందం సమావేశమయ్యారు. వీధి దీపాలు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, యూజీడీ సామర్థ్య పెంపు, స్పీడ్ బ్రేకర్లు, పార్కుల్లో లైటింగ్, సీసీ కెమెరాలు, వైన్ షాపుల తరలింపు, పాషా కాలనీలో నీటి నిల్వ సమస్యలపై స్థానికులు వినతులు సమర్పించారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారాలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

## పాల్గొన్న జోనల్ కమిషనర్



**నిజాంపేట్, జూన్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా గురువారం దుండిగల్ సర్కిల్ 59 లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం డ్వాక్రా మహిళా భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ (ఐఏఎస్) ముఖ్య అతిథిగా హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు మహిళలకు నేరుగా చేరవేయడమే లక్ష్యమని, మహిళా పొదుపు సంఘాల సభ్యులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానంగా సాంకేతికత వినియోగం మహిళా పొదుపు సంఘాల సభ్యులందరి వివరాలను తప్పనిసరిగా 'యాప్' ద్వారా రిజిస్టర్ చేయాలని, తద్వారా పారదర్శకతతో కూడిన పంపిణీ జరుగుతుందని జోనల్ కమిషనర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ: మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న చీరలను ఆయన పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ , ఏ.ఎం.సి లక్ష్మయ్య, మహిళా రిసోర్స్ పర్సన్స్, పొదుపు సంఘాల సభ్యురాళ్లు మరియు ఇతర సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు

# ఘనంగా జీహెచ్ఎంసీ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు



**ముషీరాబాద్, జూన్ 25 (జనం సాక్షి):** చిక్కడపల్లిలోని వివేక్‌నగర్ పార్క్‌లో నిర్వహించిన జీహెచ్ఎంసీ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. రుద్రమదేవి షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో మాస్టర్ నారాయణ నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్‌లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై, సమ్మర్ క్యాంప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ ఎన్. లక్ష్మి, సినీ ఇండస్ట్రీకి చెందిన మాస్టర్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా శిక్షకులు, నిర్వాహకులను శాలువాలతో సన్మానించారు. సినీనటి ఇంద్రజ, పలువురు ప్రముఖ నటులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు, క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# ఫామ్ హౌస్‌లో పేకాట స్థావరంపై దాడి

## ఆరుగురు అరెస్ట్

**శంషాబాద్,జూన్25(జనంసాక్షి) :** శంషాబాద్ మండలం గండిగూడ గ్రామ పరిధిలోని ఓ ఫామ్ హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. శంషాబాద్ ఫ్యూచర్ సిటీ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం గురువారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం మేరకు శంషాబాద్ పోలీసులు అకాసా ఫామ్ హౌస్‌పై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకోగా, ఫామ్ హౌస్ సూపర్‌వైజర్ నాగేందర్ పరారీలో ఉన్నట్లు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి రూ.55,630 నగదు, ఆన్‌లైన్ లావాదేవీలకు ఉపయోగించిన ఐదు సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై తెలంగాణ రాష్ట్ర గేమింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

# డిగ్రీ కోర్సులకు ప్రవేశం

**హయత్‌నగర్, జూన్ 25 (జనం సాక్షి)**

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రం 171, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా - 501505, 2026--2027 విద్యా సంవత్సరానికి బి ఏ, బీకాం బీఎస్సీ (సి బి సి ఎస్) డిగ్రీ కోర్సులలో ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. అర్హతలు భారతీయ పౌరులై ఉండాలి, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత ఉత్తీర్ణులై, పాలిటెక్నిక్ (డిప్లొమా), ఐటీఐ, ఎస్.ఎస్.సి. (10వ తరగతి) తరువాత 10ం2 వృత్తి విద్య, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, ద్వారా ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశాల చివరి తేదీ ఆగస్టు 7, 2026. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సురేష్ బాబు, అభ్యాసకుల సహాయ కేంద్రం కోఆర్డినేటర్ ప్రొ. ఎస్. నర్సయ్య తెలిపారు. మరింత సమాచారం కోసం అధ్యయన కేంద్ర కార్యాలయన్ని కాని, ఆఫీసు పని వేళల్లో 7382929771 ఫోన్ నంబర్ ద్వార సంప్రదించవచ్చని తెలిపారు.

# ఓటర్ల సవరణలో ప్రజలు సహకరించాలి

## నార్సింగ్ డీసీ లక్ష్మారెడ్డి

**రాజేంద్రనగర్, జూన్25 (జనంసాక్షి) :** ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నార్సింగి సర్కిల్ పరిధిలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారు. ఓటర్లు ఫారాలను పూర్తి చేసి సంతకం చేసి సంబంధిత బీఎల్ఓ లకు తిరిగి అందజేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమాన్ని లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి బీఎల్ఓలకు తగు సూచనలు జారీ చేశారు. గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ నివాసితులు ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ఓటర్ల



సందేహాల నివృత్తి కోసం సర్కిల్ కార్యాలయం ముందు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాల కోసం 9959912483, 6305208497, 9666894787, 9030598708 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,టాస్క్ సివోవో సుంకిరెడ్డి, బిజెపి నేత ఆచారి
- పెద్దసంఖ్యలో పాల్గొన్న ప్రజలు.. నల్లవారిపల్లిలో ఆధ్యాత్మిక శోభ

**మాడ్గుల, జూన్ 25(జనంసాక్షి):** మాడ్గుల మండలం నల్లవారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.వేడుకల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చని తోరణాలు రంగురంగుల పుష్పాలతో శోభయమానంగా అలంకరించారు.వివిధ ప్రాంతాలలో ఉన్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నల్లవారి పల్లిలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.విగ్రహ ప్రతిష్ట నేపథ్యంలో



నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి,టాస్క్ సివోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అర్చకులు సీతారామ శర్మ ఆధ్వర్యంలో యంత్ర పూజ అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి,శ్రీ సీతారామలింగేశ్వర స్వామి,గణపతి,సుబ్రహ్మణ్యస్వామి,ధ్వజస్తంభ ప్రతిష్ట



కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం సీతారాముల కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నల్లవారి పల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వపరంగా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.

ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్,ఉపసర్పంచ్ మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ తెలగ మల్ల సంపత్,ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు జగన్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,విజయమ్మ,విజయభాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, సంజీవరెడ్డి, సుకజీవన్ రెడ్డి,కృష్ణయ్య,సురేందర్ రెడ్డి,అరవింద్ రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సుదర్శన్ రెడ్డి,జంగయ్య, పాండు, మల్లయ్య, అంజయ్య, మహేష్, రామాచారి, నరేష్, రాజేష్, మాధవరెడ్డి, సత్యం, వెంకటేశ్వరరావు, గుర్రం కేశవులు,కండె హరిప్రసాద్,పాపిశెట్టి రాము, బట్టు కిషన్ రెడ్డి,కొండల్ రెడ్డి,మల్లయ్య, పెద్దయ్య, ప్రజలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించే ఎంఓయూలపై టీజీఈజేఏసీ హర్షం**

**ముషీరాబాద్, జూన్ 25 (జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో వివిధ బ్యాంకులతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ఎంప్లాయీస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) స్వాగతించింది. ఈ మేరకు టీజీఈజేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 14 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు వారి కుటుంబాలకు ఈ నిర్ణయం గొప్ప భరోసా కల్పిస్తుందని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతుండటం అభినందనీయమన్నారు.

**ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కార బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచే వచ్చిన వ్యక్తినని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. ప్రజాసేవే



ప్రభుత్వ ప్రతినిధులు, ఉద్యోగులందరి ఉమ్మడి లక్ష్యమని పేర్కొన్నారు. సింగరేణిలో అమలు చేసిన బీమా పథకం ద్వారా మరణించిన 45 మంది కార్మికుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించామని సీఎం గుర్తు చేశారు. గతంలో వేతనాల చెల్లింపులు ఆలస్యమయ్యేవని, ప్రస్తుతం ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపులను వేగవంతం చేశామని, రానున్న రెండు నెలల్లో రూ.4,000 కోట్ల బకాయిలను పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లని



పేర్కొన్న సీఎం, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని కోరారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, ముజీబ్ హుస్సేన్, బి. శ్యామ్, సదానంద్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, గజేందర్, కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, మోహన్ నారాయణ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్,సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన

**తలకొండపల్లి జూన్ 25 (జనంసాక్షి):** విద్యార్థులు మత్తు పదార్థాలు,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తలకొండపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి పేర్కొన్నారు.ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని తలకొండపల్లి పోలీస్ స్టేషన్ అధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వినియోగం మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తలకొండపల్లి ఇన్ స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి మాట్లాడారు.నేటి యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.టీనేజ్ వయసులోనే చెడు అలవాట్లకు బానిసై చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు.డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు,ఆరోగ్య సమస్యలు,ఎన్ డిపిఎస్ యాక్ట్ ప్రకారం పడే శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు.తల్లిదండ్రుల కలలను నిజం చేయాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.అలాగే సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ..ఇంటర్ విద్యార్థులు ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడుతున్నారని,సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్,మార్ఫింగ్ ఫోటోలతో బ్లాక్ మెయిల్,ఆన్‌లైన్ గేమ్స్ వ్యసనం,లోన్ యాప్ వేధింపులు,పార్ట్ టైం జాబ్ పేరుతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు.అపరిచిత లింకులు క్లిక్ చేయవద్దని,ఓటిపి,సి.వి.వి ఎవరికీ చెప్పవద్దని,సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు షేర్ చేయవద్దని సూచించారు.సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా ఞఞఞ.ఛఎఎవతీఛతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ..వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం,పోలీస్ సిబ్బంది,ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తోషిబా 'గ్రిడ్‌డిబి స్టార్టప్ ప్రోగ్రామ్' ప్రారంభం

**ఖైరతాబాద్, జూన్ 25 (జనం సాక్షి)** : తోషిబా కార్పొరేషన్ 'గ్రిడ్‌డిబి స్టార్టప్ ప్రోగ్రామ్'ను ప్రారంభిం చిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరం లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ బిగ్ డేటా, ఐఓటీ వ్యవస్థల కోసం అభివృద్ధి చేసిన డిస్ట్రిబ్యూటెడ్ టైమ్-సిరీస్ డేటాబేస్ గ్రిడ్‌డిబి క్లౌడ్ ఆధారంగా స్టార్టప్‌లు రియ ల్‌టైమ్ పారిశ్రామిక పరిష్కారాలను రూపొందించి విస్తరించేందుకు ఈ కార్యక్రమం దోహద పడనుంద న్నారు. జూన్ 24 నుంచి దరఖాస్తులు అందుబా టులో ఉంటాయని తెలిపారు. ఐఓటీ, ఏఐ, మెషిన్ లెర్నింగ్, స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, రియల్‌టైమ్ అనలిటిక్స్ తదితర రంగాల్లో ఆవిష్క రణలను ప్రోత్సహించడం దీని లక్ష్యమని తెలిపా రు. ఈ కార్యక్రమం ద్వారా గ్రిడ్‌డిబి క్లౌడ్, గ్రిడ్‌డిబి సాంకేతిక నైపుణ్యం, వనరులు, ప్రోత్సాహకాలు అందించి స్టార్టప్‌లు తమ ఉత్పత్తులను వేగంగా మార్కెట్‌లోకి తీసుకురావడానికి, ప్రపంచ స్థాయికి విస్తరించడానికి మద్దతు ఇవ్వనున్నట్లు చెప్పారు.

# కేటీఆర్‌ను కలిసిన అఖిత భారత యాదవ సంఘం సభ్యులు



**మొయినాబాద (జనంసాక్షి)** : తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యావర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్తో పాటు ప్రణమ్రాజ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరు కలిసి పని చేయాలని సూచించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపినట్లు వివరించారు.

# మైక్రో ఫైనాన్స్ మోత... పేదలపై వసూళ్ల కొరడా

**ధారూర్, జూన్ 25 (జనం సాక్షి):** మండలంలో మైక్రో ఫైనాన్స్ సంస్థల వసూళ్ల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైక్రో ఫైనాన్స్ సంస్థల కార్యకలాపాలు గ్రామాలలో విస్తరించడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు రుణాల ఉచ్చులో చిక్కుకుంటున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అత్యవసర అవసరాల కోసం రుణాలు తీసుకున్న కుటుంబాలు ప్రస్తుతం వారం వాయిదాలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

రుణగ్రహీతలు వాయిదా చెల్లింపులో ఆలస్యం చేసిన వెంటనే సంస్థల ప్రతినిధులు ఇళ్ల వద్దకు చేరుకుని ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల మహిళలను బహిరంగంగా పిలిచి ప్రశ్నించడం, వెంటనే డబ్బు చెల్లించాలని ఒత్తిడి చేయడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని చెబుతున్నారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న కుటుంబాల పరిస్థితిని అర్థం చేసుకోకుండా ముక్కు పిండి వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే పెరుగుతున్న ధరలు, ఉపాధి అవకాశాల కొరత, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యల కారణంగా కుటుంబాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మైక్రో ఫైనాన్స్ సంస్థలు వారంవారం వసూళ్లు ప్రజలపై మరింత భారంగా మారాయని అంటున్నారు. కొంతమంది రుణగ్రహీతలు ఒక రుణాన్ని తీర్చేందుకు మరో రుణం తీసుకునే పరిస్థితికి చేరుకున్నారని చెబుతున్నారు.

మైక్రో ఫైనాన్స్ సంస్థల వ్యవహారాలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. బలవంతపు వసూళ్లు, వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రుణగ్రహీతలకు ఉపశమనం కల్పించే విధానాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమైతే మైక్రో ఫైనాన్స్ సంస్థల నియంత్రణపై తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణలో సర్ ప్రక్రియకు సహకరించాలి

**ముషీరాబాద్, జూన్ 25 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను రాజకీయ కోణంలో కాకుండా ఓటర్ల జాబితా సంస్కరణ కార్యక్రమంగా చూడాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల జాబితా ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం దేశ వ్యాప్తంగా చేపడుతున్న రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో సర్ పారదర్శకత, స్పష్టత, విశ్వసనీయత పెంపొందించేందుకు ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను అమలు చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా విడతల వారీగా సర్ కార్యక్రమం కొనసాగుతోందని, బీజేపీ పాలిత రాష్ట్రాలతో పాటు ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో కూడా ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. తెలంగాణలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని కొందరు రాజకీయ పార్టీలు, నాయకులు అనవసరంగా వివాదాస్పదం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

అర్హులైన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు ఉండాలని, అదే సమయంలో అక్రమ, నకిలీ, డూప్లికేట్ ఓట్లను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల జాబితా పారదర్శకంగా నవీకరించే ప్రక్రియలకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మార్గదర్శనంలో, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల జాబితాలో ఒక్క డూప్లికేట్ లేదా నకిలీ ఓటు కూడా లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

# తోలకట్టలో ఇళ్ల స్థలాల విషయమై కలెక్టర్తో పరిష్కరించేందుకు కృషి చేస్తా

- **చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డి**
- **డయల్ యువర్ ఎంపి ఫోన్లో సంభాషణ**



**మొయినాబాద్, జూన్ 25, జనంసాక్షి:** తోల్కట్టలో ఇళ్ల సర్టిఫికెట్ల సమస్యపై కలెక్టర్తో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి డయల్ యువర్ ఎంపీ కార్యక్రమంలో భాగంగా తోల్కట్ట శివశంకర్ర్డ్ గ్రామస్తులతో కలిసి చేవెళ్ల లోక్సభ నియోజకవర్గం సమస్యల్లో భాగంగా తోల కట్టలో ఇళ్ల స్థలాలు 2007 నిరుపేదలకు సర్టిఫికెట్లు ఇచ్చారని వాటిలో ఇళ్లు నిర్మించుకునేందుకు కృషి చేయాలని ఫోన్ ద్వారా కోరారు. దీంతో ఆయన స్పందిస్తు తోల్కట్ట గ్రామస్తులకు తెలియజేస్తు జిల్లా కలెక్టర్తో ఇళ్ల పట్టాల విషయంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. దీంతో గ్రామ ప్రజలు ఫోన్ ద్వారా ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాండూరులో జిల్లా ఆసుపత్రి ఉన్నట్టా... లేనట్టా..?

- **బోధనాసుపత్రిగా మారుస్తున్నట్లు పత్రికల్లో కథనాలు... వాస్తవమేనా..?**
- **ప్రజల్లో నెలకొన్న అనుమానాలపై తాండూర్ ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.**
- **జిల్లా ఆసుపత్రి యథావిధిగా కొనసాగకపోతే తాండూరు ప్రజలతో కలిసి పెద్దఎత్తున ప్రజా ఉద్యమం తప్పదు.**
- **బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి**



తాండూరు జూన్ 25(జనంసాక్షి)అసలు తాండూరు జిల్లా ఆసుపత్రి యథావిధిగా కొనసాగుతుందా లేదా? ప్రస్తుతం అందుతున్న వైద్య సేవలు యథాతథంగా కొనసాగుతాయా? పరిపాలనలో లేదా ఆసుపత్రి హోదాలో ఏవైనా మార్పులు జరుగుతున్నాయా? అనే అంశాలపై ప్రభుత్వం అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి అన్నారు. తాండూరు ప్రజలకు దాదాపు రెండు దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ వేలాది మంది పేదలకు ప్రాణాధారంగా నిలిచిన జిల్లా ఆసుపత్రి భవిష్యత్తుపై ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ పరిధి నుంచి కొడంగల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ పరిధిలోని బోధనాసుపత్రిగా మారుస్తున్నట్లు పత్రికల్లో వస్తున్న కథనాలు ప్రజల్లో అనేక సందేహాలకు దారితీశాయి. తాండూరు జిల్లా ఆసుపత్రి కేవలం ఒక వైద్యశాల మాత్రమే కాదు. తాండూరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి. ముఖ్యంగా పేదలు, రైతులు, కార్మికులు, వృద్ధులు ఈ ఆసుపత్రిపైనే ఆధారపడుతున్నారు. అలాంటి ఆసుపత్రి భవిష్యత్తుపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను వెంటనే నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది రాజ్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో తాండూరు ఎమ్మెల్యే శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి గారు ప్రజల తరఫున ముందుకు వచ్చి పత్రికల్లో వస్తున్న కథనాలపై అధికారికంగా స్పందించాలి. జిల్లా ఆసుపత్రి యథావిధిగా కొనసాగుతుందని, ప్రజలకు అందుతున్న వైద్య సేవలకు ఎలాంటి భంగం కలగదని స్పష్టమైన హామీ ఇవ్వాలి రాజ్ కుమార్ కోరారు.

పేదల ఆరోగ్య హక్కులకు భంగం కలిగించే విధంగా జిల్లా ఆసుపత్రి సేవలు తగ్గించే ప్రయత్నం జరిగినా, లేదా తాండూరు ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా,అన్ని ప్రజాసంఘాలు, రాజకీయాలకు అతీతంగా తాండూరు ప్రజలతో కలిసి పెద్దఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని రాజ్ కుమార్ హెచ్చరిచారు.

తాండూర్కు మెడికల్ కాలేజీ మంజూరు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రారంభమైన సర్

### హెల్ప్ లైన్ డెస్క్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి జెడ్సీ




**శేరిలింగంపల్లి, జూన్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో గురువారం అధికారికంగా ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియను శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో సైతం శేరిలింగంపల్లి ఈఆర్ఓ/ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్ – 2026 కార్యక్రమం ప్రారంభించబడిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులు ఓటర్ సవరణ ప్రక్రియకు పూర్తిగా సహకరించాలని తెలియజేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మృతిచెందిన వారి ఓట్లను తొలగింపు, ఇతర సవరణలు, దిద్దుబాట్ల తోపాటు చిరునామా మార్పును సైతం సర్ కార్యక్రమంలో పాల్గొని సరి చేసుకోవాలని జోనల్ కమిషనర్/ శేరిలింగంపల్లి ఈఆర్వో నారాయణ్ అమిత్ విజ్ఞప్తి చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అనుమానాల నివృత్తి నిమిత్తం హెల్ప్ లైన్ నెంబర్ 9390277280 ను గానీ, నేరుగా హెల్ప్ డెస్క్ ను గాని సంప్రదించాలని జెడ్సి వివరించారు.

## కేటీఆర్ పర్యటన ను విజయవంతం చేయాలి

### బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి



**ధారూర్ జూన్ 25(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రహీమతులఖాన్ సెల్లార్ లో గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు.ప్రజా ప్రతినిధులు.ముఖ్య నాయకులతో మాజీ మండల అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి.అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒకరు పని చేయాలన్నారు.ఈనెల 28 న ఆదివారం వికారాబాద్ నర్సింగ్ గౌలి కార్ ఫంక్షన్ హాల్ తెలంగాణా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రావడం జరుగుతుందనీ మండలంలోని అనుబంధ సంఘాల మాజీ అధ్యక్షులు.గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు.పార్టీ నాయకులు.కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కేటీఆర్ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇది మన అందరి బాధ్యత అని అన్నారు.ప్రతి నాయకుడు.కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల మాజీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల కల నెరవేరింది


- **రూ150 కోట్లతో తాండూర్లో మెడికల్ కాలేజీ.**
- **సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు.**
- **ఆసుపత్రి మూసివేత కాదు, అభివృద్ధి. అపోహలు.నమ్మవద్దు.**
- **జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి సంతోష్.**



**తాండూరు జూన్ 25 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా ప్రజల 60 ఏళ్ల చిరకాల వాంఛ నెరవేరింది. తాండూర్ నియోజకవర్గంలో రూ. 150 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి సంతోష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషితో మెడికల్ కాలేజీ కల సాకారమైందని తెలిపారు. వారికి తాండూర్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి డిఎస్ హెచ్ ను డిఎంఈ బోధనాసుపత్రిగా అప్గ్రేడ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దీనివల్ల పడకల సంఖ్య 100 నుంచి 300కి, డాక్టర్ల సంఖ్య 15 నుంచి 200కు పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న డాక్టర్లు, సిబ్బందిలో ఒక్కరిని కూడా బదిలీ చేయబోమని, పైగా 185 మంది కొత్త డాక్టర్లు, 500 మంది సిబ్బంది అదనంగా వస్తారని తెలిపారు.

అయితే బిఆర్ఎస్, బిజేపీ పార్టీలు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని కావలి సంతోష్ ఆరోపించారు. ఆసుపత్రిని మూసివేస్తున్నారనే ప్రచారం అవాస్తవమని, 'తాండూర్ వాసెస్ కొడంగల్' పేరుతో ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఇది దురదృష్టకరమని పేర్కొన్నారు.రూ150 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం వికారాబాద్ జిల్లా చరిత్రలో గొప్ప ఘట్టమని, ప్రజలందరూ వాస్తవాలు తెలుసుకొని అపోహలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు ఉండాలి






విద్య వైద్యం ఆరోగ్యం వ్యవసాయానికి పెద్దపీట
జిల్లా ప్రత్యేక అధికారి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ నవీన్ మెటల్

వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 25 (జనం సాక్షి): ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక వికారాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి స్పెషల్ చీఫ్ సెక్రటరీ - ఎనర్జీ నవీన్ మిట్టల్ అన్నారు. గురువారం ఆయనవికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ ము హాలు నందు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్ పి స్నేహ మెహర ల తో కలిసి సమీక్షించారు.ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి , సంక్షేమ పథకాలు,కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి లబ్ధిదారునికి అందుతున్నది లేనిది తెలుసుకోవడంతోపాటు, వివిధ పథకాల అమలులో ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలను తెలుసుకునేందుకు 99 రోజులపాటు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ పథకాల ఫలితాలు లబ్ధిదారుల కందాలంటే అన్ని పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అప్పుడే లబ్ధిదారులకు సరైన విధంగా లబ్ధి చేకూరుతుందన్నారు. విద్య వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర రంగాలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడం, లబ్ధిదారుల నుండి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయడం, ప్రభుత్వ పథకాల పై ప్రజల కు అవగాహన కల్పించడం వంటివి అధికారులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రమ పద్ధతిలో విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులందరినీ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే పద్ధతి ని కొనసాగించాలని, ఎట్టి పరిస్థితులలో లబ్ధిదారున్ని మర్చిపోకూడదని చెప్పారు. అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు మేలు చేసేందుకు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు రొటీన్ పనులపై కాకుండా అదే పనిని ఇతర ప్రాంతాలలో ఎలా చేస్తున్నారో అధ్యయనం చేసుకొని సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని ప్రజలకు చేకూర్చేందుకు కృషి చేయాలని, ఇందుకుగాను వినూత్నంగా ఆలోచన చేయాలని తెలిపారు. ఇందుకు సమర్థవంతమైన షెడ్యూల్ , ప్రణాళికను రూపొందించుకోవాలని, అప్పుడే అనుకున్న ఫలితాలు వస్తాయని చెప్పారు . పథకాల అమలులో వివిధ శాఖలు సమన్వయము తో అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన విద్య , వైద్యం ఆరోగ్యం సంక్షేమ కార్యక్రమాలు అమలులో జిల్లాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. అధికారులు ఆర్థిక విషయాలు పట్ల పూర్తి అప్రమత్తంగా ఉంటూ పథకాలను అమలు చేయాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వికారాబాద్ జిల్లాలో 99 రోజులపాటు ఆయా అంశాల వారిగా చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి వివరించారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను జిల్లా శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక అధికారికి వివరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న ప్రత్యేక అధికారి కి జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా ఎస్పీ స్నేహ మెహర ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రత్యేక అధికారి తిలకించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటా చారి,, ట్రైన్ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్ , జెడ్పి సీఈవో ,సుధీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్,సిపిఓ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## చేవెళ్లలో ఎస్ఐఆర్ శిక్షణ, బిఅర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం

### కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు నిలదీసే రోజు వస్తుంది కేటీఆర్



**చేవెళ్ల, జూన్ 25 (జనం సాక్షి) :** కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలు నిలదీసే రోజు తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గ ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం, పార్టీ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయినా ఎన్నికల హామీల్లో ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో చేవెళ్ల ప్రాంతానికి కేసీఆర్ హయాంలో, గత ప్రభుత్వం ఆధ్వర్యంలో అనేక పరిశ్రమలు తీసుకువచ్చామన్నారు. చందన్వెల్లి, సీతారాంపూర్ లో పారిశ్రామిక పార్క్ ను ఏర్పాటు చేశామని, మైక్రోసాఫ్ట్, అమెజాన్, వెల్స్ పన్ వంటి కంపెనీలను తీసుకువచ్చి, వేలాది మందికి ఉపాధి ఉపాధి కల్పించామన్నారు, ప్రస్తుతం రాష్ట్రంలో స్థిరాస్తి రంగం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. రైతుబంధు, దళితబంధు సహా అనేక హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత ప్రభుత్వ అప్పులు అభివృద్ధి, సంక్షేమం కోసమే ఖర్చు చేశామని, ప్రస్తుతం చేసిన అప్పుల వివరాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, ఇందిరమ్మ ఇళ్ల హామీలను కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలు తగిన సమయంలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారన్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి, చేవెళ్ల సభ్యత్వ నమోదు ఇన్చార్జి రాంబాబు యాదవ్, దేశమొల్ల అంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మల్ గారి విజయభాస్కర్ రెడ్డి గుడిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, దండు సత్యనారాయణ చేవెళ్ల నియోజకవర్గంలోని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత గబ్బిలాలపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**జవహర్‌నగర్, జూన్ 25 (జనంసాక్షి):** జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని పాత గబ్బిలాలపేట కాలనీలో మాజీ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం, అలాగే మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులను అభినంది ంచారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి దోహదపడుతున్నా యని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళ ల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమా లు వారి ఆర్థిక, సామాజిక సాధికారతకు తోడ్పడుతున్నాయని అన్నారు. అనంతరం అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమా నికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానందం, మాజీ కార్పొరేటర్ కుతాడి సాయి, గాజ్వేల్ శంకర్, నంగునూర్ అశోక్, వెంకటేష్, ఆనంద్, సాయి, బాలకృష్ణ, యాకూబ్ పాల్గొన్నారు.



## వీసా ఎక్స్టెన్షన్ పేరుతో మోసాలకు పాల్పడిన ఇద్దరు నేరస్థులను అరెస్టు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**శేరిలింగంపల్లి, జూన్ 25 (జనంసాక్షి) :** వీసా పొడగింపు పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. సైబర్ క్రైమ్స్ డిసిపి టి. సాయి మనోహర్ గురువారం వెల్లడించిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ గుంటూరు ప్రాంతానికి చెందిన అర్జున్ రెడ్డి(38), పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రాంతానికి చెందిన అంజయ్య రెడ్డి(45) సోషల్ మీడియా ద్వారా విదేశాలకు వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకొని వారి వీసాల గడవను పొడిగించడం ద్వారా సదరు వ్యక్తులకు మేలు చేకూరుతుందని నమ్మించి వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులను వసూలు చేసి ఆ తర్వాత తప్పుడు ధృవపత్రాలను అందజేస్తూ తప్పించుకు తిరుగుతున్న క్రమంలో ఈ మధ్యనే ఓ మహిళ తన కూతురు వీసా ను పొడిగించాలని దానికి ఏదైనా ఖర్చు ఉంటే భరిస్తానని చెప్పి వీరి ని సంప్రదించడంతో మీరు ఆమె వద్దనుండి 9 లక్షల 60 వేల రూపాయలను వసూలు చేసి ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ కాలయాపన చేస్తూ వస్తుండడంతో అనుమానం వచ్చిన మహిళ సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయడం జరిగిందని డిసిపి సాయి మనోహర్ తెలియజేశారు. ఈ క్రమంలో ఫిర్యాదులో పొందుపరిచిన ఆధారాలను ప్రామాణికంగా చేసుకొని సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో కేసును చేదించడం జరిగిందని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 9.60 లక్షల నగదును స్వాధీనపరచుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేస్తూ ప్రతి విషయంలో అపరిచితులను నమ్మకూడదని, విశ్వసనీయ సమాచారంమేరకే గుర్తింపు పొందిన గూగుల్ సమాచారం ద్వారా గాని, నేరుగా సంస్థలను సంప్రదించడం ద్వారా గాని నగదు లావాదేవిలను నిర్వహించుకోవడం సమంజసం అన్నారు. ఏదైనా మోసం జరిగిందని గ్రహించిన వెంటనే 1930 నెంబర్కు నేరుగా ఫిర్యాదు చేయడం గాని, సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఴఴఴ.ఴఎఎవతీఎతీఉఎవ.స్త్రశీఙ.ఱఅ కి తగిన ఆధారాలతో మెయిల్ కూడా చేయొచ్చని డిసిపి సూచించారు.

## శైలజపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు



**హయత్ నగర్, జూన్ 25 (జనం సాక్షి) :** ఎల్.బి.నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ మహిళా నాయకురాలు శైలజ పై మైనంపల్లి హనుమంతరావు అనుచరులు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీకి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా నాయకుల పట్ల అవమానకరంగా, అసభ్యకరంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధ్యులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు. రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ మహిళల పట్ల మర్యాదపూర్వక వైఖరి పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, సూరజ్ యస్దాని, రమాదేవి, విజయగౌడ్, దేవి గౌడ్, పార్వతి, కల్పన, మమత, నిర్మల, పద్మ, విజయలక్ష్మి, సరళ, వరలక్ష్మి, నాగమణి, అనురాధ, వీణ, సురేఖ తదితరులు పాల్గొన్నారు. మహిళా కార్యకర్తలు హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట : కౌన్సిలర్ పి.బాలకృష్ణా రెడ్డి

**తాండూరు జూన్ 25(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కౌన్సిలర్ పి.బాలకృష్ణా రెడ్డి పేర్కొన్నారు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం గురువారం పట్టణంలో ని 24వ వార్డులో ఘనంగా జరిగింది. స్థానిక కౌన్సిలర్ పి.బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వార్డు పరిధిలోని అర్హులైన మహిళా లబ్ధిదారులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వాఖ్యలు బాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. ఇందిరమ్మ పేరుతో పేద ఆడబిడ్డలకు ప్రతి ఏటా చీరలు అందించడం గొప్ప కార్యక్రమం. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా పంపిణీ చేస్తున్నాం. మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలోనే అందజేస్తామని తెలిపారు. చీరలు అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పండుగకు కొత్త చీర ఇచ్చినట్టుగా ఉంది. ప్రభుత్వం మమ్మల్ని గుర్తుంచుకోవడం సంతోషంగా ఉంది" అని లబ్ధిదారు అన్నారు.



## సాయిబాబా దేవాలయాని అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్న ఎమ్మెల్యే

**కాప్రా, జూన్ 25 (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ పరిధిలోని సాయి రామ్ నగర్‌లో సాయిబాబా దేవాలయ అభివృద్ధికి నాగారం చెందిన ప్రముఖ దాత బొడ్డు వెంకట కృష్ణ రెండు షట్టర్ల నిర్మాణం కోసం చేపట్టిన భూమి పూజ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవాలు బొడ్డు వెంకట కృష్ణ కొనసాగించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రోశయ్య, శ్రీనివాస్, సోమనాథ్, మార్కండేయ, మహేష్ గౌడ్, కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**హయత్‌నగర్, జూన్ 25 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న "విజయ సంకల్ప యాత్ర" పోస్టర్‌ను తెలంగాణ ఉద్యమ రథసారథి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యత, ఆత్మగౌరవం, తెలంగాణ సాధనల పరిరక్షణ లక్ష్యాలతో విజయ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడంతో పాటు ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతను చాటిచెప్పాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగె విష్ణువర్ధన్, మహిళా అధ్యక్షురాలు గాయత్రి జానకి రెడ్డి, బూందిల్ల ఇంద్రకుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కారింగుల నరేందర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



**యాలాల జూన్ 25 (జనంసాక్షి) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రంగంలోకి దిగారు. గురువారం యాలాల్ మండలం జక్కేపల్లి గ్రామంలోని బూత్ నంబర్ 205లో ఎమ్మెల్యే స్వయంగా పర్యటించి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా తొలగింపులు అవసరమైతే ఫారాలను సక్రమంగా నింపి అధికారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, బిఎల్ ఓ షమీ బేగం, బిఎల్ ఓ రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, మండల అధ్యక్షులు మహిపాల్, అమృతప్పతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### కళాశాల ప్రిన్సిపల్ డా. పి. సురేష్ బాబు

**హయత్‌నగర్, జూన్ 25 (జనంసాక్షి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు I, II ఆధ్వర్యం లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. పి. సురేష్ బాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ కె. వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. పి. సురేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, వ్యసనం వ్యక్తిగత భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. విద్య, క్రమశిక్షణ, సంకల్ప బలమే మాదకద్రవ్యాలకు నో చెప్పడానికి ఉత్తమ ఆయుధాలని ఆయన నొక్కిచెప్పారు. ఎస్ఐ కె.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తాత్కాలిక ఆనందాన్ని మాత్రమే కలిగిస్తాయని, అయితే ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితంపై శాశ్వత ప్రతికూల ప్రభావాలను




చూపుతాయని హెచ్చరించారు. చిన్న మొత్తంలో మాదకద్రవ్యాలను కలిగి ఉండటం కూడా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరమని వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సూచించారు. మాదకద్రవ్యాల బారిన పడిన వారు సహాయం కోరితే పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. డా. ఇ. యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా. డి. శ్రీపతి నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**తాండూరు జూన్ 25(జనంసాక్షి) :** ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాంమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణానికి చెందిన హాబిదా బేగం మోకాళ్ళ నొప్పితో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందుల పాలైన నేపథ్యంలో వారి అభ్యర్థన మేరకు కుటుంబ సభ్యులకు రూ. 60 వేల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందించారు. పేదలు, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరి ని ఆదుకునేందుకు ప్రభుత్వం, తాము ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటామని మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులు సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. యాసీన్, వాసీన్ తదితరులు ఆయనతో ఉన్నారు.



## కేటీఆర్‌కు గజమాలతో స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు



**మొయినాబాద్ (జనంసాక్షి) :** చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ వెళ్తున్న సమయంలో మార్గమధ్యలోని మొయినాబాద్ కేంద్రానికి చేరుకోగా.. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో ఆయనను ఘనంగా సత్కరించి. కేటీఆర్ తోపాటు నాయకులు, కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున మొయినాబాద్ నుండి చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి ర్యాలీగా బయలుదేరారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం అవసరం

### సీపీ తరుణ్ జోషి

**శంషాబాద్, జూన్25 (జనంసాక్షి) :** మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ సమాజాన్ని సురక్షిత దిశగా నడిపించాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు. యువతలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెంపొందించేందుకు శంషాబాద్ పోలీసులు వర్ధమాన్ కళాశాలలో గురువారం డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీ తరుణ్ జోషి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు వ్యక్తిగత జీవితం, కుటుంబ వ్యవస్థతో పాటు సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచు



కొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం అధికారులు ఎన్డీపీఎస్ చట్టంలోని నిబంధనలు, డ్రగ్స్‌కు సంబంధించిన నేరాల్లో విధించే శిక్షలు, వాటి చట్టపరమైన పరిణామాలపై విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఈగల్ ఫోర్స్ ఎస్పీలు గిరిధర్, సీతారాం, చేవెళ్ల ఏసీపీ కిషన్, శంషాబాద్ ఫ్యూచర్ సిటీ ఇన్‌స్పెక్టర్ కె.నరేందర్ రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ పరిసరాల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.